# మేఘరాత్రి

వేటూరి సుందరరామమూర్తి




నిలువు దోచిన వాడే నిజమైన దేవుడు వెలువు చూసిన రేడే మనస్సైన దేవర కాకపోతే పుడుగు ముట్టిన మునగ చెట్టు కావవసరం లేదు వీణ

గత కాలం నవనవ కథగా అడుగంటి వర్తమానం మునల్తనమై ఆమెను వెయ్యి ముడతల్లో ముడత పెట్టింది. ఇప్పుడేముంది ? ఎముకల గూడు, గాలి గోపురం, అప్పనంతో ఆమె మిగిలిన వీణల్లే తెగిపోయిన జాడల్లే ఉండేది. శృతి పెట్టిన తీగల్లే మాటితే పలికేది. గొప్పేముంది ? మాటాలను కున్నా పలికేది. మాటుకున్నా మాటిగా గాలికే పలికేది. ఇప్పుడా పలుకేది ?. కాలిపోయిన కాలుడు కటిక చేతో ఆ వీణ తెగేదాకా వాయించాడు. ముఖారి ప్రయోగించి చివరి శాయించాడు.

దేవర కోటన్న మాటేగాని దేవరకోటలో ఎన్నడైన ఉండేనా ? కొలువున్న చోట కొమ్ములున్నట్లు, మనకున్న చేత సంతసమున్నట్లు అది ఉన్న తావునే అటుగాడూ ఇటుగానటుం, చాటుగాని నజ్జు నగిషీ చాపటం— గడిచి పోయిన కథ— వీణ కథ కంచికి వెళ్ళి పోయింది. అలనాడు గోదుగోడున గోలచేసిన దిక్కు గోపురాయుళ్ళంతా తప్పులని ఘోరకంగా నవ్వాయి వాక్కులు వొక్కలేదా ? కిన్నెర నా? వవ్వాయికి మళ్ళీ వొక్కేది ? ఆ వొక్కుల కది పలికేనా ఉలికేనా ? గట్టిగా వొక్కితే తీగ తెగేను. విడిచి కొట్టి నానేలే విచ్ఛేమ అంతే అయింది—వీణ తెగిపోయింది.

వేలు తెగిన వారు వేలు అయినారు. తెగిన వీణ పలుకు మాని నా తలుకు మిగిలింది. పాట ఆగినా మాట మిగిలింది. అట్టే కొన్నాళ్ళు మొటా కాకుండా బతికింది. కోరిన వాడికోసం కోరినట్లుల్లా తనువు తల్పంచేసి, వెలువు శిల్పం చూసి వచ్చినట్లే నడుము

